STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 18 | సంచిక: 336 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


# మత ప్రాతిపదికన ఇవ్వడం లేదు

**బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు**

## రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

## బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సీఎం



బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్న గౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు


మిగతా 2 లో




# అమరావతిలో యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు

## 29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదుపాయాలు

**అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెన**

**సివరేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు**

**విట్, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలకు చెరో వంద ఎకరాలు**

**మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్**

**చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం**



అమరావతి : రాజధాని అమరావతిలో చేపట్టిన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేలా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలను పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ-సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. రాజధాని పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లో రూ.904 కోట్లతో మౌలిక సదు-పాయాల కల్పనకు సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయించారు. ఆయా గ్రామాల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద పనులు చేపట్టేందుకు అథారిటీ-ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని అధికారులను సీఎం


మిగతా 5 లో


# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

**వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి**

**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్**


2




## భారీ వర్షాలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష

**పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు**



5


# చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

**ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ**




2

# కూకట్‌పల్లిలో దారుణం

**పట్టపగలే 12 ఏండ్ల బాలిక దారుణ హత్య**

**తల్లిదండ్రులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఘటన**


2


సోమవారం కూకట్‌పల్లిలోని సంగీత్‌నగర్‌లో దారుణం వెలుగు చూసింది. తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను టార్గెట్‌కుగా చేసుకున్న నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు.

# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**20న గచ్చిబౌలిలో సీఎం శంకుస్థాపన**

**ఇప్పటి వరకు 3 లక్షల స్లాట్ బుకింగ్‌లు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్, ఆగస్టు 18 :** రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్


మిగతా 3 లో




# వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని జగన్‌ను కోరిన రక్షణ మంత్రి**

**అమరావతి:** దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధకృష్ణన్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్‌కు


మిగతా 5 లో


# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్**

- ఘటనాస్థలంలో ఐదుగురు.. చికిత్స పొందుతూ ఒకరు మృతి
- విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు విచారం
- ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత


02







2


# సైబర్ మోసగాళ్ల నుండి 5489 కోట్లు స్వాధీనం

**12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్ ■ 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ■ సీఐఎస్‌డివిజన్ కార్యకలాపాలపై సమీక్ష**



# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల స్వాధీనం

**12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్ ■ 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి ■ సీఐఎస్‌డివిజన్‌కార్యకలాపాలపై సమీక్ష**

**హైదరాబాద్, ఆగస్టు 18:** సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (సీఐఎస్) కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ప్రాధాన్యతను వివరించారు. సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. సైబర్ మోసాల బాధితుల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే రూ.4631 కోట్లు విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు. సైబర్ మోసాల బాధితులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బు రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయాలని, లా ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు (ఎల్ఈఏఎస్) ఆధునిక పరికరాలు, శిక్షణతో దర్యాప్తు సంస్థల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర కేసుల కోసం సైబర్ కమాండోలు సరైన రీతిలో నియమించాలని, సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు హెల్ప్‌లైన్ 1930, cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉత్సాహపరిచేలా స్థానిక భాషల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

# చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

**జిఎస్టీతో కుదేలయిన చేనేత రంగం • ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్18:** చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు- నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

# కూకట్‌పల్లిలో దారుణం

**పట్టపగలే 12 ఏండ్ల బాలిక దారుణ హత్య**

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** పన్నెండేళ్ల బాలిక అత్యంత దారుణంగా హత్యకు గురైన ఘటన కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని సంగీత్ నగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు ప్రైవేట్ ఎంప్లాయిస్ గా పనిచేస్తున్నారు. వెంకటేష్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తుండగా.. రేణుక ల్యాబ్ టెక్నీషియన్. ఇద్దరూ ప్రైవేట్ జాబ్స్ చేస్తూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నారు. వీరి పెద్ద కూతురు సహస్ర (12) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. సోమవారం (ఆగస్టు 18) ఉదయం 9 గంటలకు వెంకటేష్, రేణుక ఉద్యోగాలకు వెళ్లిపోగా సహస్ర ఇంటి వద్దనే ఉంది. బాలిక తండ్రి పాపకు లంచ్ బాక్స్ పంపాలని మధ్యాహ్నం 12.30 గంటలకు ఆఫీసు నుండి ఇంటికి బయలుదేరాడు. ఇంటికి వచ్చి చూసే సరికి సహస్ర ఇంట్లోని మంచంపై రక్తపు మడుగులో పడి ఉంది. ఆమె ఒంటిపై కత్తిగాట్లు ఉన్నాయి. దీంతో మృతురాలు తండ్రి వెంకటేష్ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలికను అత్యంత దారుణంగా హత్య చేసింది ఎవరు? ఎందుకు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తమపై కక్ష్యతోనే ఈ దారుణానికి పాల్పడ్డారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ మిగతా ఇద్దరు పిల్లలు కూడా ఇంట్లో ఉంటే వారిని కూడా చంపేసేవారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

మొదటి పేజీ తరువాయి

ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో



తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతాపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాం తులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు మరొకరు ఉన్నట్లు గుర్తించారు. వారి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్





సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

**వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి**

**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్**

**హైదరాబాద్,ఆగస్ట్18:** అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం,




రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్జ్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్దిపేటలోని ములుగులో 18.65 సెం.మీ మెదక్ లోని ఇస్లాంపూర్ లో 17.95, కామారెడ్డిలోని పిట్లం లో 17.5 , యాదాద్రి భువనగిరి లోని అడ్డగూడూరు లో 16.48 సంగారెడ్డిలోని కంగ్టి లో 16.9 సెంటీ-మీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి 16.4 , కామారెడ్డి 16 నిజామాబాద్ 13 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా 29 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లోని హైదర్ నగర్ 4.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మల్కాజిగిరిలో 4.4, కూకట్ పల్లి 4.3 కాప్రా శేర్లింగంపల్లి 4.2 , కుత్బుల్లాపూర్, అల్వాల్,బీహెచ్ఇఎల్ , రామచంద్రపురం 4 సెం.మీ. నేరేడె మెట్, ఉప్పల్ మల్లాపూర్ గాజులరామారం, లింగంపల్లి, మౌలాలి , ముషీరాబాద్ ,సఫిల్గుడా షేక్ పేట,బంజారా హిల్స్ పటాన్ చెరు, చందానగర్, ఖైరతాబాద్ బోరబండ మూడు సెంటీ-మీటర్ల వర్ష పాతం నమోదయ్యింది.

# సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

**14 నుంచే పెంచిన టాక్స్ అమలు**

**హైదరాబాద్, ఆగస్ట్ 18 :** తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు- అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్ వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు. కొన్ని కేటగిరీలలో ఇది 25 శాతం వరకు ఉండొచ్చు. అయితే విద్యుత్ వాహనాలకు మినహాయింపు ఇచ్చి వాటిపై ఎలాంటి లైఫ్‌టాక్స్ వసూలు చేయరని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ రాయితీ 2026 డిసెంబర్ 31 వరకు కొనసాగనుంది. ఈ పెంపుతో ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4,350 కోట్ల ఆదాయాన్ని లైఫ్‌టాక్స్ రూపంలో సమీకరించనుందని అంచనా. కానీ ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి వర్గాలపై ఇది మరింత భారమని, చిన్న వ్యాపారులు, రైతులు నష్టపోతారని ఆయన వ్యాఖ్యానించారు. కార్లపై అదనంగా 20 నుంచి 25 వేల రూపాయల వరకు భారం పడుతుందని ఆయన ఉదహరించారు. ఇక ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు కూడా ఈ పెంపు పండుగ సీజన్ సేల్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

మొదటి పేజీ తరువాయి

కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ



తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం అధికారులతో మంత్రి సమీక్షించారు. మరో పదమూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

- **2027 నాటికి సాకారమయ్యేలా కృషి**
- **ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫోర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్‌లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్‌లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో



ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రెస్ సేవా పోర్టల్

- **ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా యోగేష్ బవేజా**
- **పత్రిక ప్రచురణకర్తలతో పీఐబీ వర్క్‌షాప్**





**హైదరాబాద్, ఆగస్టు 18:** ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) యోగేష్ బవేజా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కవాడిగూడలో ఉన్న సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ)లో పత్రిక ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌జీఐ యోగేష్ బవేజా మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ అశుతోష్ మొహ్లే కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ గౌరవ్ శర్మ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబీ అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్ రెడ్డి, ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# నిండుకుండల్లా ప్రాజెక్టులు

**జలకళను సంతరించుకున్న జలాశయాలు**

## కాళేశ్వరం అవసరం లేదని గుర్తు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్ట్ 18: కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం లేదని మరోమారు ప్రభుత్వం తెలిపింది. ఇదో నిరర్థక ప్రాజెక్ట్ అని పరోక్షంగా తెలియచేసింది. ఇందులో నీళ్లు లేకున్నా.. మేడిగడ్డ ఆనకట్ట కుంగినా, అన్నారం, సుందిళ్లలో నీటిని ఆపకున్నా వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ జలకళ సంతరించుకున్నాయని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండటంతో ఉత్తర తెలంగాణలో వరద కాల్వలతోపాటు- మిడ్ మానేరు, ఎల్ఎండీలో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని తెలిపింది. మహారాష్ట్ర, ఎగువన గోదావరి పరివాహకంలో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీకి మూడు రోజులుగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం లక్షా 25వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ఉండగా.. ఔట్ ఎ÷-లో 76,867 క్యూసెక్కులకు పైగా ఉంది. కాకతీయ కాల్వకు 5,000 క్యూసెక్కులు, ఎస్సారె-స్పీ నుంచి 18 వేల క్యూసెక్కుల నీటిని ఇందిరమ్మ వరద కాల్వ ద్వారా మిడ్ మానేరుకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ 18.92 టీ-ఎంసీలకు చేరుకొంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ సామర్థం 20.175 టీ-ఎంసీలు. ఎల్లంపల్లి గరిష్ట నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉంది. ఎస్సారెస్పీ పరివాహకంలో కురిసిన వర్షాలతో 48,293 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో ఉంది. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ తాగునీటితో పాటు- ఎన్టీపీసీకి నీటిని విడుదల చేస్తున్నారు. నంది పంప్ హౌస్‌కు 6,300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆగస్ట్ 13 నుంచి అయిదు రోజులుగా ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు 4.12 టీ-ఎంసీల నీటిని వదిలారు. మిడ్ మానేరు జలాశయంలో 10.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుత నీటి మట్టం 309.63 మీటర్లు ఉండగా.. అది 311.14 మీటర్లకు చేరితే నీటినిల్వ 13.13 టీ-ఎంసీలకు చేరుతుంది. అప్పుడు ఒక పంప్ ఆన్ చేయటం వీలవుతుందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇన్ ఫ్లో ప్రకారం ఆగస్ట్ 20వ తేదీ నుంచి పంపింగ్



ప్రారంభించే అవకాశాలున్నాయని నీటిపారుదలశాఖ ఇంజినీర్లు తెలిపారు. మిడ్ మానేరు నుంచి నాలుగు పంపులు రన్ చేయాలంటే నీటినిల్వ 25.77 టీఎంసీలకు చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తంగా కాళేశ్వరం లేకున్నా యధావిధిగా నీటి ప్రాజెక్టుల్లో నీరు ఉందని తెలిపింది. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తున్న వేళ ప్రభుత్వ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.



# భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

## అవార్డుపొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

**హైదరాబాద్,ఆగస్ట్ 18 :** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

## కేంద్రం నిధులు సకాలంలో అందేలా చర్యలు

## అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు- మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు. అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.

# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,ఆగస్ట్18:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మ-రోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో



కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసు-రోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మరోమారు సబితకు నోటీసులు

**హైదరాబాద్, ఆగస్ట్ 18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు-అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

## సంపాదకీయం



# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి!

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాటయ్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతావేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన
- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఆగస్ట్ 18:** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం



నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడాలి అన్నారు.

# ప్రధానితో శుభాంశు శుక్లా భేటీ

### గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.



# వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి

### ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆప్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోదీ వివరాలు వెల్లడించారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

### కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

**న్యూఢిల్లీ,ఆగస్ట్18:** అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్డు ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ప్రధాని మోదీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరునేతలు ఫోన్‌లో సంభాషించారు.



# సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

### కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 18:** ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# అమరావతిలో యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్స్ సిటీ- లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధ్రువీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. రాజధానిలో సివరేజ్ వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 411 కోట్లు-, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు- చేసేందుకు అథారిటీ- అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ- అంగీకరించింది. మంగళగిరిలో 78.01 ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్క్ ఏర్పాటు- కోసం భూ సమీకరణ చేయాలని సీఆర్డీఏ నిర్ణయించింది. దాదాపు రూ.5వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ పార్క్ ద్వారా 20వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు. భూముల కేటాయింపు విషయంలో మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీలో ఆమోదముద్ర వేశామని తెలిపారు. వీటిని ఈనెల 21వ తేదీన జరిగే కేబినెట్ భేటీలో వీటికి ప్రభుత్వం ఆమోదం తెలపనుందని చెప్పుకొచ్చారు. అమరావతి రాజధానిలో 217చదరపు కిలోమీటర్లు పరిధిలో గ్రామ కంఠాల పరిధిలో డ్రింకింగ్, సివరేజి వాటర్ వంటి వాటి విషయంలో రూ.904 కోట్లతో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. 29 గ్రామాల్లో తాగునీటికి 30 శాతం, సివరేజి ట్రీ-ట్‌మెంట్ చేసి పంపడంలో వందశాతం గ్యాప్ ఉందని తెలిపారు. వాటర్ స్లపైకి రూ. 64.35 కోట్లు-, సివరేజ్‌కి రూ.110కోట్లు-, రోడ్లకు రూ.339కోట్లు- మెయిం-టె-నెన్స్‌కు మొత్తంగా రూ.904 కోట్లు- కేటాయిస్తున్నామని వెల్లడించారు. మంగళగిరిలో గ్లోల్డ్ క్లస్టర్, జమ్స్ అండ్ జ్యూలరీ పార్కు కోసం 78 ఎకరాల్లో రూ.5000 కోట్ల పెట్టుబడులు , 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అసైనీలకు తిరిగి సర్టిఫికెట్లు- ఇచ్చిన వారికి గతంలో పట్టా, అసైనీ అని రాసి ఇచ్చేవారని... దానిలో అసైనీ పదాన్ని తీసేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.ఎస్పీవీలను ఏర్పాటు- చేయాలని దానిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ-, ఐఆర్ఆర్ వంటి వాటిని తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. వాడిన వాటర్‌ను ట్రీట్ చేసి బయటకు పంపేందుకు రూ.411కోట్లు-, వాటర్ డిస్ట్రిబ్యూషన్‌కు రూ.376 కోట్లతో చేపడుతున్నామని వివరించారు. ఎస్ఆర్ఎం, విట్‌లకు 17వేల మందితో నడపాలని ఒప్పందం ఉందని.. అప్పుడు అదనంగా భూమి ఇస్తామని గతంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. దీంతో ఇప్పుడు వారికి మరో 100 ఎకరాల చొప్పున ఒక్కొక్కరికి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అమరావతి క్యాపిటల్ సిటీ- డిజైన్ చేసినప్పుడు సీడ్ క్యాపిటల్‌కు రైట్ సైడ్, లెఫ్ట్ సైడ్ రెండు బ్రిడ్జిలు నిర్మించాలనుకున్నామని.. దానిలో భాగంగా వైకుంఠపురం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ వస్తుందని తెలిపారు. మార్చి 31వ తేదీకి 4వేల ఇళ్లు తయారు చేసి అధికారులకు ఇచ్చేస్తామని.. ఆ రోడ్డును ఏడాదిన్నరలో పూర్తిచేసి ఇచ్చేస్తామని స్పష్టం చేశారు. మూడున్నరేళ్లలో అమరావతి మొదటిదశ పూర్తిచేస్తామని ఉద్ఘాటించారు. అమరావతి మునిగిపోయిందని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అసలు అమరావతి ఎక్కడ మునిగిందో చూపాలని సవాల్ విసిరారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో వచ్చిన మట్టిని కాలువలో వేయడంతో నీరు నిలిచిందని.. దానిని గుర్తించి వెంటనే సీఆర్డీఏ అధికారులు క్లియర్ చేశారని క్లారిటీ- ఇచ్చారు. ఐకానిక్ టవర్స్‌లో నిర్మాణం కోసం చుట్టూ గుంతలు తవ్వామని... అక్కడ వాన వస్తే నీళ్లు నిలవకుండా ఎలా ఉంటాయని ప్రశ్నించారు. అమరావతిలో ఏడీసీ, సీఆర్డీఏలు పనులు చేస్తున్నాయని... అలాగే ఎస్పీవీలు కూడా క్రియేట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అడిషనల్ ల్యాండ్ పూలింగ్ విషయంలో చర్చించిన తర్వాత త్వరలోనే కేబినెట్‌కు తీసుకువస్తామని వెల్లడించారు. గతంలో గుంటూరు, విజయవాడకు అండర్ గ్రౌండ్ డ్రైనేజికి ఇచ్చిన డబ్బులు వైసీపీ ప్రభుత్వం వాడేసిందని ఆరోపించారు. కరకట్ట రోడ్డుపై రెండువైపులా రివర్టింగ్ వాల్ కట్టాలా లేదా అనేదానిపై నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. సీడ్ యాక్సిస్ రోడ్డు ఇంకా కొండవీటి వాగు దాటాలని, మంగళగిరి రోడ్డు వద్ద కెనాల్ దాటాలని వివరించారు. సీడ్ యాక్సిస్ రోడ్డును అనుసంధానిస్తూ వై ఆకారంలో మరో రోడ్డు మంగళగిరి వైపున కలుపుతామని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డును కేంద్ర ప్రభుత్వం టేకప్ చేస్తుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



## భారీ వర్షాలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష

**అమరావతి :** రాష్ట్రంలో భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులకు అనుగుణంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతున్న వేళ సిఎం చంద్రబాబు అధికారులతో సమీక్షించారు. వర్షాల పరిస్థితిపై సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఉత్తరాంధ్రలో పరిస్థితిని సీఎస్‌కు సీఎంకు వివరించారు. అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలి. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు- చేయాలి. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. ముందస్తు సన్నద్ధత, అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.



## విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

**అమరావతి :** నిత్యం విషం చిమ్మడం, తప్పుడు ప్రచారం చేయడమే వైకాపా పని అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని మునిగిపోయిందని.. ప్రాజెక్టులు కొట్టుకుపోతున్నాయంటూ సొంత టీవీ, పత్రికలు, అనుబంధ మీడియాలో వైసిపి నేతలుఅసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఖండించాలని అన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెదేపా నేతలతో సీఎం -టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు', పార్టీ కమిటీల నియామకం తదితర అంశాలపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైకాపా దుష్ప్రచారంపై స్పందించారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని నేతలకు ఆయన పిలుపునిచ్చారు.రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఊళ్లు మునుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజధాని కోసం పొన్నూరును ముంచారని ఒకసారి వార్త వేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పంపులు పనిచేయడం లేదని మరోసారి ప్రచారం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడిందని ఓసారి వార్త వేశారు. తప్పుడు ప్రచారంతో గందరగోళం సృష్టించాలని వైకాపా యత్నిస్తోంది. వీటిని ఎప్పటికప్పుడు ఖండించాలి. ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండించకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సిఎం సూచించారు. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టు-కుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినే-టెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం అని అన్నారు. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలని చంద్రబాబు అన్నారు.

## లిక్కర్ కేసు పెద్ద ఫ్రాడ్ కేసు

### మిథున్ రెడ్డితో వైకాపా నేతల ములాఖత్

**రాజమండ్రి :** సీఎం చంద్రబాబు బాగానే ఉంటారు.. భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరిస్తూ కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో ఇవాళ అనంతపురం వైసీపీ నేతలు ములాఖాత్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సుగాసి బాల సుబ్రమణ్యం.. మిథున్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపుతో అరెస్టు చేసినా మిథున్ రెడ్డి జైల్లో చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు బానే ఉంటారనీ, భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చారు.. మరోవైపు, రాజధాని అమరావతి ఇప్పుడు గోదావరిలా మారిందని.. మరో రెండేళ్లలో అమరావతిలో పులస చేపలు కూడా లభిస్తాయనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మాజీ సీఎం జగన్ జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై కేతిరెడ్డి స్పందిస్తూ.... జాతీయ జెండా ఎగరవేస్తేనో, చాక్లెట్లు- పంచితేనో దేశభక్తి ఉన్నట్లు- కాదనీ, దేశం యొక్క సమగ్రతకు, ఐక్యతకు పోరాడితే దేశభక్తి అవుతుందని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న నాటకంలో పోలీసులు పావులు అవుతున్నారు.. రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలు అవుతుందో స్పష్టం కావడం లేదన్నారు.. ఇవాళ ఏ విత్తనమేస్తే రేపు వాటి రుచి మీరు కూడా చూడాల్సి ఉంటుందన్నారు.. ప్రజాస్వామ్యాన్ని కోర్టులను గౌరవించాలని సూచించారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.. ఇక, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి.. లిక్కర్ స్కామ్ అనేది చంద్రబాబు కట్టు కథ అని కొట్టిపారేశారు.. వైసీపీ నేతలను మానసికంగా వేధించే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. పార్టీని బలహీనపరచడానికి అక్రమ అరెస్టులు జరుపుతున్నారు.. నియోజకవర్గంలో బలమైన వైసీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. జైల్లో మిథున్ రెడ్డికి సరైన సదుపాయాలు కల్పించడం లేదు.. కోర్టు ఉత్తర్వులున్నా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకుండా నిలుపు చేస్తున్నారు.. చట్టం పట్ల లోకేష్ కు ఎటు-వంటి ఆలోచన ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు.. కడిగిన ముత్యం మాదిరిగా వైసీపీ నేతలంతా బయటకు వస్తారని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు .

## ఢిల్లీలో బిజీగా మంత్రి లోకేశ్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ- అయ్యారు. విదేశాంగమంత్రి జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు - మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు- రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ - గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ - 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ÷-లపై ఓవర్ ఫ్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ-, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు - ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు - చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ- కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ- (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేందప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ- కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ -టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

**తిరుపతి :** జిల్లాలోని తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు భూమిపూజ చేశారు. అంతకుముందు ఆయన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం ఆలయం, నూతన పుష్కరిణి నిర్మాణానికి ఛైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతవరణంలో కొలువైన సిద్ధేశ్వరాలయ జీర్ణోద్ధరణ చేపట్టమన్నారు. ఆలయం శిథిలావస్థలో ఉన్నట్లు- చంద్రగిరి ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సీఎం చంద్రబాబు అనుమతితో.. ఆలయ పునర్నిర్మాణానికి రూ.19.13 కోట్లు- నిధులు మంజూరు చేసినట్లు- తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందన్నారు. మహాశివరాత్రి లోపు ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తిచేస్తామని వివరించారు. శివరాత్రి పర్వదినాన భక్తులకు సిద్ధేశ్వరస్వామి దర్శనభాగ్యం కలిగిస్తామని తెలిపారు. ఉప ఆలయాలు, పుష్కరిణి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## వైఎస్ జగన్‌కు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్

మొదటి పేజీ తరువాయి

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని జగన్‌ను రాజ్‌నాథ్ కోరారు. అయితే గతంలో కూడా ప్రధాని ఎన్నికపై జగన్‌కు కేంద్రం నుంచి ఫోన్ వచ్చింది. అప్పుడు తన మద్దతు ప్రధాని మోదీకి తెలుపుతున్నట్లు జగన్ ప్రకటించారు. అయితే తాజా పరిణామల దృష్ట్యా.. జగన్ సపోర్ట్ బీజేపీకి ఉంటుందా..? లేదా అనేది స్పష్టత లేదు. తాజాగా ప్రధాని మోదీపై తన మాటలతో జగన్ విరుచుకుపడ్డ విషయం తెలిసిందే. ప్రభుత్వాలు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తూ.. అధికారంలోకి వస్తున్నాయని పరోక్షంగా మోదీపై విమర్శలు చేశారు జగన్. ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకున్న బీజేపీకి జగన్ సపోర్ట్ చేస్తారా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** ఈరోజు ఎల్కుర్తి హవేలీ గ్రామంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో డాక్టర్ మైదం రాజు గారి ఆధ్వర్యంలో వనమా మహెూత్సవంలో భాగంగా ఔషధ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కో డపాక నరేష్ గారు జూనియర్ వెటర్నరీ అధికారి ఎస్ సతీష్ గారు, యోగా ఇన్స్ట్రక్టర్స్ మహేష్ మేఘన కారోబారు శంకర్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కాలనీ చిన్నారుల స్ఫూర్తిదాయక కృషి



**బాన్సువాడ , ఆగస్టు 17(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలోని చిన్నారులు తమ పార్క్‌ను తీర్చిదిద్దుకోవడంలో చూపిన చొరవ, పెద్దలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది.

వయసు చిన్నది – ఆలోచన పెద్దది..రఘువీన్ రెడ్డి, సన్వీస్ గౌడ్, రుత్విక్ గౌడ్, సుల్తాన్, మోనిష్ రాయ్, మంలీప్ వంటి చిన్నారులు తమ వయస్సు చిన్నదే అయినా, సమాజం కోసం ఏదో చేయాలనే పెద్ద ఆలోచనను తమ పనితీరుతో చాటుతున్నారు.

“ఎవరో చేస్తారు” అనకుండా – తామే ముందడుగు…ఎవరైనా వచ్చి శుభ్రం చేస్తారని, అందంగా చేస్తారని ఎదురు చూడకుండా –తమ పార్క్‌ను తామే శుభ్రం చేసుకోవడం, చెట్లు నాటడం, ఆటల కోసం సర్దుబాటు చేయడం వంటి పనులను వారు ముందుండి చేస్తున్నారు.

చిన్నారుల కృషి – పెద్దలకు స్ఫూర్తి…ఇవాళ ఒక పార్క్‌ను అందంగా మార్చడానికి చేసిన వారి కృషి, రేపు సమాజాన్ని మార్చే శక్తిగా మారుతుందనే నమ్మకాన్ని కలిగిస్తోంది.

“సేవ చేయడానికి వయసు అడ్డంకి కాదు” అనే సందేశాన్ని ఈ చిన్నారులు మనందరికీ గుర్తు చేస్తున్నారు.

సమాజానికి ఒక పాఠం…జర్నలిస్ట్ కాలనీ చిన్నారుల పనితీరు, పిల్లలలో ఉన్న బాధ్యతను, సమాజం కోసం చేయగలిగే సత్తాను,బృంద కృషి శక్తిని ప్రతిబింబిస్తోంది.

ఈ చిన్నారుల చొరవ బాన్సువాడలోని ప్రతి కాలనీ, ప్రతి వాడలోనూ ఇలాంటి మంచి మార్పుకు నాంది కావాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## స్థానిక సంస్థలలో పోటీకి సిద్ధం

**రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ**

**రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ : నకిరికంటి సంజీవరావు**



**ఖమ్మం , ఆగస్టు18 : ( సమయం న్యూస్ )** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసంఘటిత కార్మికుల నాయకుడిగా , బడుగు బలహీన వర్గాల నేతగా సుపరిచితులు నకరికంటి సంజీవరావు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం వ్యవహరిస్తున్న సంజీవరావు తో సమయం ఉమ్మడి ఖమ్మం జిలా. షఫీ యు జమ చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పార్టీ పోటీ చేయనుందని వెల్లడించారు. ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన విశేషాలు యధాతథంగా……తొలుత కార్మిక నాయకుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నకరికంటి సంజీవయ్య గత పది సంవత్సరాల కాలంలో లక్ష మది కార్మికుల సభ్యత్వాలను నమోదు చేయడమే కాకుండా వారికి ప్రభుత్వ పరంగా లేబర్ ఆఫీసు నుండి రావాల్సిన బెనిఫిట్స్ ఇప్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అభ్యున్నతికి ఆయన చేసిన సేవలకు తగిన గుర్తింపు అనేక పదవుల రూపంలో లభించాయి. మహాజన బిల్డింగ్ వర్కర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా నకరికంటి సంజీవరావు కార్మికుల పక్షపాతిగా , నాయకుడిగా చేసిన పోరాటాలు , ఉద్యమాలు , లక్ష మంది కార్మికుల సభ్యత్వాలు …. ఓవైపు …. ఖమ్మం ఎంపీగా నకరికంటి , నల్లగొండ ఎంపీగా ఆయన భార్య చిట్టెమ్మ , ఖమ్మం జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలలో సైతం మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తరపున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడం మరోవైపు చరిత్ర. తెలంగాణ అనేక జిల్లాలలో పార్టీ జిల్లా అధ్యక్షులను ప్రకటించడమే కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాలు ,మండలాల వ్యాప్తిగా కమిటీ వేయడం , పార్టీ అభివృద్ధి పటిష్టతకు పాటుపడటం మాత్రమే కాకుండా బడుగు బలహీన వర్గాల సమస్యల సాధనకు కృషి చేస్తూ ఉడటం భావానికి నిదర్శనం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పార్టీ నుండి అభ్యర్థులను నియమించడం వారికి గెలుపుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న తీరు తెన్నులను గమనించిన తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆయనను తమ సంఘం రాష్ట్ర కన్వీనర్ గా నియమించుకుంది. ఆ వెంటనే కార్యాచరణలో దిగిపోయిన నకరికంటి ముందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై దృష్టి సారించారు. అనేక కారణం వల్ల కేసు నీరుగారుతున్న అంశాలను సమీక్ష జరుపుతూ కేసుల పురోగతి , పరిష్కారం , న్యాయం లభించే దిశగా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారు.

# కాట్రపల్లి రోడ్లు బురదమయం

**ఎం సి పి ఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున**







**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్.. :**గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి నిర్లక్ష్యం వహిస్తున్న చేతగాని ఎమ్మెల్యే మురళి నాయక్ రాజీనామా చేయాలని ఎం.సి.పి.ఐ.(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామం నుండి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ…. కాట్రపల్లి ప్రజలు ఇతర అవసరాల కోసం మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు రోడ్లు మొత్తం బురద మాయమయ్యే పరిస్థితి ఏర్పడింది ఎన్ని ప్రభుత్వాలు మారినా మా కాట్రపల్లి అభివృద్ధి మాత్రం జరగడం లేదు కాట్రపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీ వల్ల అందులో నడిచే లారీలు కేసముద్రం ప్రధాన రహదారిపై తరచుగా నడవడం వల్ల రోడ్డు మొత్తం పాడైపోయింది పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు పక్క గ్రామంలోనే ప్రభుత్వ సలహాదారుడు అయినటువంటి వేం నరేందర్ రెడ్డి గారి దృష్టి కూడా చాలాసార్లు తీసుకెళ్లడం జరిగింది వారు కూడా నిమ్మకు నెరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే గారు గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వర్గ పోరుతో గ్రామాలలో అభివృద్ధి కుటుపడిందని వారన్నారు ఇప్పటికైనా గ్రామాలను అభివృద్ధి చేసి కాట్రపల్లి కేసముద్రం రహదారిని తక్షణమే వేయాలని వారు ఎమ్మెల్యే గారిని కోరారు లేనియెడల ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరిక జారీ చేశారు

# కామారెడ్డి జిల్లా జలకళ – రైతాంగం సంతోషం

**కామారెడ్డి,ఆగస్టు18(సమయం న్యూస్):**కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండుకుండలుగా మారాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరుసగా వస్తున్న వరద ఇన్ఫ్లో వలన అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. చెరువులు, వాగులు మత్తడి పోతూ దశాబ్దాల తర్వాత నీటిమట్టాలు పెరిగాయి. దీంతో రైతులు ఆనందోత్సాహాలతో పంటలు సాగు చేసుకునేందుకు ముందడుగు వేస్తున్నారు.



జుక్కల్ నియోజకవర్గం – నిజాంసాగర్, కౌలాస్ జలకళ…జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతిష్టాత్మక నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 75,000 క్యూసెక్కుల వరద నీరు చేరింది. ఈ సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అర్ధరాత్రి ప్రాజెక్టు వద్దకు చేరుకుని గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏడు గేట్లు ఎత్తి 58,500 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు కాగా, ప్రస్తుతం 1403.25 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది. ఇక కౌలాస్ నాలా ప్రాజెక్టు కూడా నిండుకుండలా మారింది. ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 29,444 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, అధికారులు ఐదు వరద గేట్లు ఎత్తి 31,350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు 457.80 మీటర్ల వద్ద 1.200 టీఎంసీల నీటిని నిల్వ ఉంచింది.

సింగితం రిజర్వాయర్ – మహమ్మద్‌నగర్ ప్రభావం

నిజాంసాగర్ అనుబంధ ప్రాజెక్టు అయిన సింగితం రిజర్వాయర్‌లో కూడా భారీ వరద నీరు చేరింది. దీంతో ప్రాజెక్టు అలుగు పై నుంచి నీరు పొంగిపొర్లుతూ ఉండటంతో మహమ్మద్‌నగర్ మండలంలోని తునికిపల్లి గ్రామ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

చెరువులు పొంగిపొర్లుతున్న రుద్రురూ – బొప్పాపూర్

బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రురూ – బొప్పాపూర్ గ్రామాల మధ్య రహదారిపై చెరువులు పొంగిపొర్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బాన్సువాడ – కామారెడ్డి ప్రధాన రహదారి పై మొండి సడాక్ వద్ద వాగులు పొంగిపొర్లడంతో వాహన రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణం కొనసాగించాల్సి వచ్చింది.



అధికారులు సూచనలు – ప్రజలకు హెచ్చరికలు

జిల్లాలో వరద పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు ప్రజలకు అప్రమత్తం చేశారు. వాగులు, చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్న ప్రాంతాల్లో రాకపోకలు చేయవద్దని సూచించారు. రహదారులపై వరద ప్రవాహం ఉన్న చోట గమనించి మాత్రమే ప్రయాణం కొనసాగించాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే గ్రామస్థాయి అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

రైతుల ఆనందం – పంటలకు బంగారు బాట..జిల్లాలోని అన్నీ వాగులు, చెరువులు నిండడంతో రాబోయే రబీ సీజన్‌కు నీటి ఎటు వంటి సమస్య ఉండదన్న నమ్మకం రైతుల్లో పెరిగింది. వరి, మక్కజొన్న, పత్తి పంటలకు తగినంత నీరు లభించనున్నందున రైతులు భవిష్యత్తు పట్ల ఉత్సాహంగా ఉన్నారు.

వాతావరణ శాఖ తాజా హెచ్చరికలు

వాతావరణ శాఖ అంచనా ప్రకారం వచ్చే 48 గంటలపాటు కామారెడ్డి జిల్లా సహా తెలంగాణ పలు ప్రాంతాల్లో మధ్యమం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు కూడా సంభవించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాబట్టి పౌరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మాత్రమే ప్రయాణం చేయాలని సూచించారు.

# బిచ్కుంద మండలంలో గొర్రెల కాపర్ల ప్రాణాపాయం

**– సబ్ కలెక్టర్ కిరణ్మయి అప్రమత్తతతో రక్షణ**

**కామారెడ్డి, ఆగస్టు 18 (సమయం న్యూస్) :** జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రధాన జలాశయాలన్నీ నిండుకుండల్లా మారాయి. మంజీర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. నిజాంసాగర్, లెండి ప్రాజెక్టుల్లోనూ వరద ఉద్ధృతి భారీగా చేరుతోంది. ఈ క్రమంలో బిచ్కుంద మండలంలో ఓ విషాదం త్రుటిలో తప్పింది. బిచ్కుంద మండలంలోని శెట్లూరు వాగు వద్ద మంజీరలో సుమారు ఐదు వందల గొర్రెలతో ముగ్గురు గొర్రెల కాపర్లు మేతకు వెళ్లారు. ఇదే సమయంలో భారీ వర్షాల కారణంగా వాగులో వరద ఒక్కసారిగా ఉద్ధృతంగా పెరిగింది. అకస్మాత్తుగా వరదలో చిక్కుకున్న కాపర్లు ప్రాణభయంతో అల్లాడిపోయారు. ఈ విషయం తెలిసిన వెంటనే బాన్సువాడ ఉప కలెక్టర్ కిరణ్మయి అప్రమత్తమయ్యారు.

అధికారులతో కలిసి ఆమె స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే ఎన్ డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించి రక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశించారు. వాగు అవతలికి చేరిన రక్షణ సిబ్బంది తాడులు ఉపయోగించి గొర్రెల కాపర్లను ఒక్కొక్కరిని సురక్షితంగా బయటకు తీశారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ – “ప్రజల ప్రాణాలకు మించినది ఏదీ లేదు. ఎవరైనా వరద నీటిలోకి వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి” అని సూచించారు. ఆమె చొరవ, అప్రమత్తతతో కాపర్లు క్షేమంగా బయటపడటం స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో బిచ్కుంద తహశీల్దార్ వేణుగోపాల్, ఎస్సై మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గొర్రెల కాపర్ల కుటుంబీకులు కన్నీటి పర్యంతమై అధికారులు, రక్షణ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ :** పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు తెలిపారు.రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.



మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయ డం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. పోలీస్ కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ నగేష్
- శిథిలావస్థకు చేరిన భవనాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదు

**మెదక్ ఆగస్టు18( సమయం న్యూస్). :** భారీ వర్షాలను దృష్టి లో పెట్టుకొని వాతావరణ శాఖ చేసిన భారీ వర్షసూచన నేపథ్యంలో. సోమవారం బిఅడిషనల్ కలెక్టర్ నాగేష్ చిట్కుల్ చాముండేశ్వరి బ్రిడ్జ్, భద్రియా తాండ లో పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. వరద ప్రవాహ తాకిడి ఎక్కువ ఉందని భద్రత కట్టుదిట్టం చేయాలని అన్నారు. భద్రి తాండ కట్ట డ్యామేజ్ ను మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. చెరువులు, గండ్లు ఉంటే ఇరిగేషన్ శాఖ అధికారులకు, గ్రామాలలో వర్షానికి ఇల్లు కూలిపోయిన పాక్షికంగా దెబ్బతిన్న వెంటనే పంచాయతీ సెక్రెటరీలు తాసిల్దార్ కు రిపోర్టు ఇవ్వాలన్నారు. తాహసిల్దార్ సహదేవ్, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానందం,



ఎంపీడీవో ప్రశాంత్, నిత్యానందం, ఏపీవో శ్యామ్, ఇన్చార్జ్ ఎంపీఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం కారణంగానే ఎంతో భవిష్యత్ ఉన్న ఆరుగురు యువకులు బలయ్యారు

- మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.





**హైదరాబాద్ ఆగస్టు18( సమయం న్యూస్).:** రామాంతపూర్ లోని గోఖలే నగర్ లో శ్రీ కృష్ణుని శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ షాక్ ప్రమాదం జరిగి ఆరుగురు మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పలువురు నాయకులతో కలిసి మృతుల నివాసాలకు వెళ్ళి బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలని స్థానిక ప్రజలు అనేకసార్లు అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, ప్రమాదం జరిగిన తర్వాత అర్ధరాత్రి ఆఘమేఘాల మీద తొలగించారని ధ్వజమెత్తారు. పిర్యాదు చేసినప్పుడు స్పందించి ఉంటే ఈ ప్రమాదం జరిగేదా? అని ప్రశ్నించారు. యువకుల కుటుంబాలలో తీరని విషాదం నింపిన పాపం ఈ ప్రభుత్వానిది కాదా ? అని ప్రశ్నించారు. ఎంతో భవిష్యత్ కలిగిన యువకులకు 5 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి తిరిగి తీసుకురాలేని ప్రాణాలకు వెలకడతారా అని నిలదీశారు. ఇప్పటి వరకు ఒక్క మంత్రి కూడా సంఘటన స్థలానికి రాకపోవడం బాధాకరం అన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక వైపు భారీ వర్షాలు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటిస్తూనే అందుకు అనుగుణంగా ప్రభుత్వం, అధికారులు అవసరమైన చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ఎప్పుడు ఏం చేయాలి.. ఏం చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై ఈ ప్రభుత్వంకు కనీస అవగాహన లేకుండా పోయిందని చెప్పారు.

# సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు తక్షణమే నివేదికలు సమర్పించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**నిజామాబాద్, ఆగస్టు 18( సమయం న్యూస్).:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రం లోపు ఆయా శాఖల వారీగా నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలలో వీటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు వీలుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల భవనాల పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో పొందుపరుస్తూ, మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని, సౌర ఫలకాల ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, విద్యుత్ కనెక్షన్ తదితర వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

# వరదలో భారీగా కొట్టుకు వచ్చిన కండోమ్స్.. ఇన్ని ఏంటయ్యా?



**శేరిలింగంపల్లి ఆగస్టు18 సమయం న్యూస్. :** ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో వానలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలోని ప్రతి జిల్లాలో ఉన్న నదులు, రిజర్వాయర్లు, కాలువలు నీటితో కళకళలాడుతున్నాయి,అయితే కొన్ని ప్రాంతాలలో వరద మరింత బీభత్సం సృష్టించడంతో కొన్ని ఊర్ల మధ్య రాకపోక సంబంధాలు తెగిపోయాయి. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో పంట నష్టం కూడా జరిగిందని సమాచారం. వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రాణ నష్టం కాకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ తగు జాగ్రత్తలు చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో ఓ వింత సంఘటన చోటు చేసుకుంది,తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో కురిసిన వర్షం దెబ్బకు పలు వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలలతో లోతట్టు ప్రాంతాలు జలయం అయ్యాయి. అయితే ఇదే వరదలో వేల సంఖ్యలో కండోమ్ ప్యాకెట్లు కొట్టుకవచ్చాయి. వీటిని చూసిన ప్రజలు ఇన్ని కండోమ్స్ ఏంటి? అంటూ ఆశ్చర్యపోతున్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో వరదలో వేల సంఖ్యలో కండోమ్ ప్యాకెట్లు ఒక్కసారిగా వరదలో కొట్టుకొచ్చాయి. అయితే, ఇవి హెచ్ఐవీని అరికట్టేందుకు ప్రభుత్వం ఐటీసీటీ సెంటర్లకు వీటిని సరఫరా చేస్తుంది. కాకపోతే, వాటిని అలాగే ఉంచడం లేదా వాటిని అందించడంలో నిర్లక్ష్యం వహించడం కారణంగా అవి వరదలో భారీగా కొట్టుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# కోట శ్రీనివాస్ రావు భార్య కన్నుమూత



దివంగత నటుడు కోట శ్రీనివాస్ రావు సతీమణి రుక్మిణి కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఇటీవలే కోట మరణించిన విషయం తెలిసిందే.

# వర్షాల కారణంగా ప్రజలు వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి.

**ఆదిలాబాద్ ఆగస్టు18( సమయం న్యూస్). :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి – జిల్లా వైద్య % ఆరోగ్య శాఖ విజ్ఞప్తి

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, నీటిబారిన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించాలి:

◇ తాగునీరు – మరిగించి చల్లార్చిన లేదా శుద్ధి చేసిన నీరు మాత్రమే తాగాలి.

◇ పరిసరాల శుభ్రత – ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూడాలి. కూలర్లు, టైర్లు, డబ్బాలు తరచుగా శుభ్రం చేయాలి.

◇వ్యక్తిగత జాగ్రత్తలు – దోమల కాటు నివారణకు మస్కిటో నెట్స్, రిపెలెంట్స్ వాడాలి. పూర్తి బట్టలు ధరించాలి. వర్షపు నీటిలో ఆడరాదు.

◇ ఆహారం – బయట పాడైపోయిన ఆహారం తినరాదు. తాజాగా వండిన వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలి.

◇ఆరోగ్య సమస్యలు ఉంటే – జ్వరం, వాంతులు, విరేచనాలు, కళ్లలో పసుపు, శరీర నొప్పులు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రి / PHC / CHC ను సంప్రదించాలి. స్వయంగా మందులు వాడరాదు.

◇ గర్భిణీలు & పిల్లలు – ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదకర ప్రాంతాల్లో గర్భిణీలను Birth Waiting Rooms కు తరలించవచ్చు.

◇ అత్యవసర సేవలు – 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి.

జిల్లా ఎపిడెమిక్ కంట్రోల్ రూమ్: 9491103108

# కె. జి.బి. వి.కొడంగల్ జూనియర్ కాలేజ్ యందు బోటని పి జి సి ఆర్ టి పోస్టు ఖాళీ



కె. జి.బి. వి.కొడంగల్ జూనియర్ కాలేజ్ యందు బోటని పి జి సి ఆర్ టి పోస్ట్ ఖాళీగా ఉందని ప్రిన్సిపల్ స్రవంతి తెలిపారు. ఎం ఎస్సి బోటని మరియు బి ఈ డి అర్హత ఉన్నవాళ్లు పాఠశాలలో అప్లికేషన్ చేసుకోవచ్చు అన్నారు.దీనికి మహిళలు మాత్రమే అర్హులని, ఇందుకు 23,000 వరకు వేతనం ఉంటుంది అన్నారు. అర్హత ఉన్న వారు ఆగస్టు 19, 20వరకు దరఖాస్తు చేసు కోవచ్చు అన్నారు. కోడంగల్ మండల వాసులకు ప్రాధాన్యత ఉంటుంది అన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 సమయం న్యూస్. :** శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలోవేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసిం సార్ గుల్మోహర్ పార్క్ అధ్యక్షులు,

బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కే. సాయన్న ముదిరాజ్, నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్,రాయుడు యువజన సంఘం కార్యవర్గం కార్యకర్తలు మహిళా మణులు కాలనీ పెద్దలు అందరూ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలతో పూల మాలాలు, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు,బేరి రామచంద్రర్ యాదవ్ తన సందేశంలో సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులు గాంధీజీకి అండగా ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొని స్వాతంత్రం సాధించుకోవడం జరిగిందన్నారు, భారతదేశంలో మొట్టమొదట భారతీయ స్వాతంత్ర జండా ఎగరేసింది, సుభాష్ చంద్రబోస్ ఒకప్పుడు గాంధీతో పోటీపడి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పట్టాభి సీతారామ రావుని ఓడించి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టడం జరిగిందన్నారు,కొన్ని కారణాలవల్ల నెహ్రూ మహాత్మా గాంధీతో విభేదాలు ఏర్పడడంతో రాజీనామా చేసి ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొన్న ముఖ్యమని జర్మనీ జపాన్ విదేశాలను సందర్శించి ఆ క్రమంలో హిట్లర్ నుండి కూడా స్వాతంత్ర యుద్ధానికి మద్దతు పలకాలని యుద్ధ ఖైదీలుగా ఉన్న జపాన్ల, జర్మనీలు భారతీయ సైనికులు నియామకం చేసి ఆజాద్ హింద్ జై హింద్ అనే నినాదంతో మణిపూర్ లో జపాన్ సాయంతో భారతీయ స్వాతంత్ర జెండా ఎగరవేయడం జరిగింది. మహిళలు యువత కాలనీ పెద్దలు ముఖ్య ంగా గుల్ మోహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం, భేరి రామచంద్ర యాదవ్, కె నరసింహా యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ ఉపాధ్యక్షుడు రాయుడు, బాలరాజ్ సాగర్, డీజే భువన్, లవణాచారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, మహిళా సోదరీమణులు మనీ మేఘాల,, కానీ పెద్దలు యువజన నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# చింతపల్లి సాయి బాబా దేవాలయాన్ని దర్శించుకున్న ఉప్పల



**కాప్రా, ఆగస్టు 18:** నల్గొండ జిల్లాలో గల తెలంగాణ షిరిడీ చింతపల్లి సాయి బాబా దేవాలయం నీ దర్శించుకున్న TPCC ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సాయినాథుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు. చింతపల్లి సాయి బాబా దేవాలయం నీ దర్శించుకోవడం సంతోషకరం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిన్నం వేణు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలి.

- మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలి.
- ప్రతి శుక్రవారం అన్ని గ్రామాలలో ఫ్రైడే ను పాటించాలి.
- వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.
- తాగునీరు కలుషితం కాకుండా చూడాలి.

**మెదక్ ఆగస్టు18( సమయం న్యూస్) :** జిల్లాలో భారీ వర్షాలు కారణంగా చెరువులు కుంటలు పూర్తిగా నిండిపోయాయని. మురుగు నీరు నిల్వ ఉండకుండా అధికారుల చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం వివిధ శాఖల అధికారుల తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. .. జిల్లాలో భారీ వర్షాలు పడినందున గ్రామాలలో ఎక్కడ కూడా పూర్వ నీరు నిలవకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు నిర్వహించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్రతి నాలుగు రోజులకు ఒకసారి తాగునీటిని బ్లీచింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో దోమల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు కిరోసిన్ బాల్స్ వేయాలని సూచించారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలలో అప్రమత్తంగా ఉండి అవసరమైన అన్ని రకాల మందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సబ్ సెంటర్లలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ంది చర్యలు చేపట్టాలని సూచించారు.

# పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్

- పీఆర్‌జీఐ యోగేష్ బవేజా
- ప్రచురణకర్తల సమస్యలపై పీఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో
- 'వార్తలాప్' వర్క్‌షాప్ నిర్వహణ





**హైదరాబాద్, ఆగస్టు 18, ( సమయం న్యూస్). :** సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) శ్రీ యోగేష్ బవేజా మాట్లాడుతూ, ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. శ్రీమతి శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ, తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. శ్రీ అశుతోష్ మొహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. శ్రీ గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు శ్రీమతి గాయత్రి, శ్రీ శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తి ఆగస్టు 18, ( సమయం న్యూస్):** భారీ వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో విస్తృత పర్యటనఅధికారులకు కీలక సూచనలు జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షపాతం పరిస్థితిని వరదలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, వెల్దుర్తి మండలం వెల్దుర్తి ఉప్పులింగాపూర్ రోడ్ లోని హల్దీ పై ఉన్న బ్రిడ్జిని ,కుక్కునూరు గ్రామ శివారులోని బ్రిడ్జిని పరిశీలించి ప్రజల అప్రమత్తత పై అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుచర్యలు తీసుకుంటున్నామన్నారు . ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేసి , అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచుతున్నామన్నార అధిక వర్షాలు పడి వాగులు చెరువులు ప్రాజెక్టులు పొంగి పొర్లి వరద ప్రవాహ ఉధృతి అధిక మొత్తంలో ఉందని జాలర్లు చేపల వేటకు వెళ్ళవద్దని, ఆకతాయిలు చెరువుల వద్ద ప్రాజెక్టు వద్ద సెల్ఫీలు మోజులో పడి చెరువుల్లో జారిపడి చనిపోయే ప్రమాదం ఉందని భద్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగానికి తగు సూచనలు చేశారు. వర్షానికి ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించిన గ్రామాలు, కాలనీల్లో వెంటనే నీటిని తొలగించి శానిటేషన్ చర్యలు చేపట్టాలని DPOను ఆదేశించారు. వర్షంతో రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న చోట్ల వివరాలు సేకరించి తాత్కాలిక మరమ్మత్తులు వెంటనే చేయాలనీ, శాశ్వత పరిష్కారాల కోసం తగిన ఎస్టిమేట్లు పంపించాలని సూచించారు. నాళాలు, మురుగు కాలువలు శుభ్రపరచడం ద్వారా నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులకు డ్యామ్‌లు, చెరువులు, వాగులు వద్ద నీటి మట్టాలను పర్యవేక్షిస్తూ అవసరమైన నివేదికలను సమర్పించాలన్నారు. బ్యారేజీల వద్ద నీటిమట్టం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలు కాజ్‌వేలు, వాగులు, నదుల వద్దకు వెళ్లకుండా ఉండేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ శాఖలు పరస్పర సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట SDRFబృందాలు రంగంలోకి దిగాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా , పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ పోరాటం యువతకు స్ఫూర్తి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయ శంకర్ భూపాల పల్లి ఆగస్టు18( సమౌసం న్యూస్).: సామాజిక న్యాయం కోసంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అధికారులు, గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17 వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. ప్రజలలో సమానత్వం, ధైర్యం, దేశభక్తిని పెంపొందించేలా కృషి చేసిన పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన శుభాశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, గౌడ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ బిగ్ ప్లాన్.. వచ్చేనెల నుంచి రేషన్‌తోపాటు ఫ్రీగా.!!



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 సమయం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి అర్హులైన ప్రతిఒక్కరికీ రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇటీవల అర్హులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. వారికి సెప్టెంబర్ నెల నుంచి రేషన్ పంపిణీ చేయనున్నారు. అయితే, రేషన్‌తోపాటు ఫ్రీగా బ్యాగులు కూడా ఇచ్చేందుకు సర్కార్ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో జూన్ నెలలో ఒకేసారి మూడు నెలలకు సంబంధించి రేషన్ కోటా బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూలై, ఆగస్టు నెలల్లో రేషన్ దుకాణాలు మూసివేశారు. సెప్టెంబర్ నుంచి తిరిగి నెలవారీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని ప్రభుత్వం పేర్కొంది.

అయితే, రాష్ట్ర ప్రభుత్వం జులై, ఆగస్టు నెలల్లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసింది. వారికి రెండు నెలలుగా రేషన్ తీసుకునే అవకాశం లేకుండా పోయింది. సెప్టెంబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు అందుకున్న వారికి కూడా ప్రభుత్వం రేషన్ ఇవ్వనుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి యథావిధిగా ప్రజాపంపిణీ కేంద్రాల ద్వారా సన్నబియ్యంను సరఫరా చేయనున్నారు. దీంతో కొత్తగా రేషన్ కార్డు అందుకున్నవారు నేరుగా రేషన్ దుకాణాలకు వెళ్లి రేషన్‌ను తీసుకోవచ్చునని అధికారులు చెప్పారు. రేషన్ తీసుకునే ప్రతిఒక్కరికీ ఫ్రీగా బ్యాగులు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లోని రేషన్ షాపులకు బ్యాగులు చేరినట్లు సివిల్ సప్లయ్స్ అధికారులు తెలిపారు. బ్యాగు ధర బయట రూ.50 వరకు ఉంటుందని చెప్పారు. ఈ బ్యాగుపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తమ్ ఫొటోలతో పాటు ఇందిరమ్మ అభయహస్తం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల వివరాలు ప్రింట్ అయి ఉంటాయని ప్రజలలో టాక్ వినిపిస్తుంది .

# వరద నీరు నిలిచి ఉండకుండా పూడిక తొలగింపు చేపట్టాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- 13,22 డివిజన్ లలో శానిటేషన్ తనిఖీలు



**వరంగల్ ఆగస్టు18( సమయం న్యూస్).:** వరద నీరు నిలిచి ఉండకుండా ఎప్పటికపుడు పూడిక తొలగింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.

సోమవారం వరంగల్ పరిధి 13,22 డివిజన్ ల పరిధి లోని ఏకశిలా నగర్ దేశాయిపేట రోడ్డు చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట ప్రాంతాలతో పాటు 22వ డివిజన్ పరిధిలోని కొత్తవాడ బ్యాంక్ కాలనీ మర్రి వెంకటయ్య కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటేషన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూవరద ముంపు నివారణ కోసం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం వరద నీరు వడ్డేపల్లి చెరువు లో కలువ నున్న క్రమం లో కమిషనర్ ఆ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అధికారులను కార్పొరేటర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది హాజరు ను తనిఖీ చేసిన కమిషనర్ ఫీల్డ్ లో పనిచేస్తున్నారో లేదా జవాన్లను అడిగి తెలుసుకున్నారు, ఇద్దరు రెగ్యులర్ జవాన్లు దీర్ఘ కాలికంగా గైర్హాజరు నేపథ్యంలో వారికి వేతనం వస్తుందా తెలుసుకోవడానికి ఆన్ లైన్ లో ఎంక్వైరీ చేశారు, జవాన్ లకు సూచనలు చేస్తూ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న వారికి పెనాల్టీ లు విధించాలని, ప్రతి గృహం నుండి 100% చెత్త సేకరణ జరగాలని, వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు నిలువ ఉండకుండా ఉండడానికి ఎప్పటికప్పుడు డ్రైన్ లలో పూడిక ను తొలగించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి బసవరాజు కుమారస్వామి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ డిఈ సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరా ల ద్వారా పర్యవేక్షణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఆగస్టు18 : ( సమయం న్యూస్ ) :** గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మెబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# జరిపేటి జైపాల్ ఇంట్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతోత్సవం





**శేరిలింగంపల్లి ఆగస్టు 18 సమయం న్యూస్. :** శ్రీ శ్రావణమాసాన్ని పురస్కరించుకొని సోమవారం చందానగర్ లోని ఎంపీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ స్వగృహంలో శ్రీ సత్యనారాయణ వ్రత కథను కుటుంబ సమేతంగా. అభిమానులు కార్యకర్తలు, బంధువులు ఘనంగా జరుపుకున్నారు, అనంతరం ఆయనను కలవడానికి కుల సంఘ నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు కదలి వచ్చారు, ఇందులో సత్యనారాయణ స్వామి గీతా ప్రసాదములు స్వీకరించి భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందారు,

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి,

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



**మహబూబాబాద్ ఆగస్టు18( సమయం న్యూస్).:** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు,అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి' కి 152 విన్నపాలు

**హైదరాబాద్, ఆగస్ట్ 18,( సమయం న్యూస్).:** సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 152 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 55 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో కలిపి మొత్తం 97 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 44, సికింద్రాబాద్ జోన్ 18 , శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ 8, చార్మినార్ జోన్ లలో 7 , ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి.ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సి ఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ కమీషనర్ లు వేణుగోపాల్ సత్యనారాయణ, పంకజ,మంగతాయారు, సుభద్ర, అదనపు సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ , రంజిత్ , డిప్యూటీ సి ఈ ఓ లు సంపద ,పనస రెడ్డి, పి వి రావు, ఈ ఈ లు పి వి రవీందర్ రాజేశ్వర్ రావు మమత, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమీషనర్ లు మోహన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారూ.

# దివంగత కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం

## - ఆయన సతీమణి రుక్మిణి తుది శ్వాస విడిచారు...



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 సమయం న్యూస్. :** దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇంట విషాదం నెలకొంది. ఆయన భార్య రుక్మిణి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సోమవారం ఆగస్టు 18న తుదిశ్వాస విడిచారు.కాగా కోట శ్రీనివాసరావు నెల రోజుల క్రితమే పరమపదించారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో జూలై 13న కన్నుమూశారు. ఆయన మరణించిన నెల రోజులకే భార్య మరణించడం విషాదకరం! కోట రుక్మిణి మృతిపై పలువురు సెలబ్రిటీలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.విలక్షణ నటుడుతెలుగు చలనచిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా కోట శ్రీనివాసరావు తనదైన ముద్ర వేశారు. విలన్‌గా, తండ్రిగా, కామెడీ విలన్‌గా, రాజకీయ నాయకుడిగా విభిన్న పాత్రలో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో రంగప్రవేశం చేసిన కోట..అన్నిరకాల పాత్రలు పోషించి తెలుగు తెరపై ఆల్‌రౌండర్‌గా నిలిచారు.

# కెనెటిక్ గ్రీన్ ఎలక్రిటల్ బైక్ షో రూం ప్రారంభం



## - జిల్లా డి సి సి బి చైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి.

**నిజామాబాద్ ఆగస్టు18( సమయం న్యూస్).:** నిజామాబాద్ పట్టణం బోర్గాం హర్వద్ద బాన్సువాడ రూరల్ జెనెటిక్మండలం ఇబ్రాహీంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి గారి కెనెటిక్ గ్రీన్ ఎలెక్ట్రిక్ బైక్ (ev) షో రూమ్ ను నుడా చైర్మన్ శ్రీ కేశ వేణు గారితో కలిసి ప్రారంభించిన నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు,శ్రీ పోచారం సురేందర్ రెడ్డి గారుప్రారంభోత్సవం సందర్భంగా కెనెటిక్ గ్రీన్(ev) మొదటి బైక్ ను కస్టమర్ కు అందజేశారుఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాన్సువాడ మండల నాయకులు, ఇబ్రహీం పెట్ గ్రామ నాయకులు పాల్గొన్నారు

# సదరం క్యాంపులకు మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**జనగాం ఆగస్టు18( సమయం న్యూస్). :** సదరం యు డి ఐ డి క్యాంపులలో పాల్గొనే దివ్యాంగులు ఈనెల 22 వ తేదీ నుండి మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత తెలిపారు. 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడి లోపం ,కంటి చూపు కోల్పోయిన వారు, తల సేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు 160 కొత్త స్లాట్లు కాగా 60 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 220 ఉన్నట్లు తెలియజేశారు.స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రి లోని యూ డి ఐ డి సదరం క్యాంపు హాజరుకావాలని తెలిపారు ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

# ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

**పెద్దపల్లి, ఆగస్టు -18:( సమయం న్యూస్) :** ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అంతర్గాం, ఎలిగేడు, జూలపల్లి , ఓదెల, పెద్దపల్లి రామగిరి, రామగుండం ,శ్రీరాంపూర్ ,సుల్తానాబాద్ మండల భవిత కేంద్రాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు ఆసక్తి, అర్హత గల ఫిజియోథెరపీస్టు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరపీ డిగ్రీ (బిపీటీ)/ఎంపీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులు అవుతారని, క్యాంపు 1:00 కి వెయ్యి రూపాయలు చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 21 లోపు తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 320 లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు సమన్వయకర్త 9502746161 నెంబర్ నందు సంప్రదించాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రల పంపిణీ

## జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

**పెద్దపల్లి, ఆగస్టు 18:( సమయం న్యూస్).** :ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

# సాండ్ బజార్ ప్రారంభోత్సవం

● ఉనికిచర్ల వద్ద సాండ్ బజార్ ను ప్రారంభించనున్న స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ ఆగస్టు18( సమయం న్యూస్).:** హనుమకొండ ఉనికిచర్ల సమీపంలో టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు సాండ్ బజార్ ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, వివిధ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని అధికారులు వెల్లడించారు.

# ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు18( సమయం న్యూస్) :** సోమవారం జిల్లా కలెక్టర్ భూత్పూర్ మండలం లో గోపన్న పల్లి హామ్లెట్ గ్రామం, పోతుల మడుగు గ్రామం

మధ్యలోవరద నీరు ప్రవహించడం తో గోపన్న పల్లి గ్రామం రాక పోకలకు స్తంభించిన నేపథ్యం లో కలెక్టర్ వరద నీటిని పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతిసారి వర్షాల వల్ల వరదలు రావడం ఇబ్బందిగా ఉంది అని రెండు ఊర్లకు రాకపోకలు ఇబ్బంది అవుతున్నావని తెలిపారు.. మీరు మాత్రం జాగ్రత్తగా ఉండండి అని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు.బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు దివిటిపల్లి గ్రామ పరిధిలో అమర్ రాజా కంపెనీ వద్ద తెగిన రోడ్డును మరమ్మతులుపరిశీలించారు .దివిటిపల్లి చెరువు ను పరిశీలించి సూచనలు చేశారు కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ,తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి ప్రతీకగా బొల్లారం మున్సిపాలిటీ

- 2.75 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జిన్నారం, ఆగస్టు 18,(సమయం న్యూస్) :** బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీ, శక్తి ఎంక్లేవ్, శ్రీ రామ్ నగర్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బీరప్ప బస్తి, జ్యోతి నగర్, మల్లన్న బస్తి, బాలాజీ నగర్, ఓల్డ్ విలేజ్, తదితర కాలనీలలో 2 .75 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిషన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు మాకు న్యాయం చేయండి

- జిన్నారం, జంగంపేట రైతుల అభ్యర్థన



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్ట్ 18(సమయం న్యూస్ ) :** కలెక్టర్ గారు మాకు న్యాయం చేయండి అని జిన్నారం, జంగంపేట రైతులు సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు వినతిపత్రం అందజేశారు.జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1, జంగంపేట్ 376 కి సంబంధించిన గ్రామ రైతులు మాకు న్యాయం చేయాలంటూ కలెక్టర్ ను కలసి గోడును వివరించారు. గత ప్రభుత్వ హయంలో జిన్నారం, జంగంపేట గ్రామాలలో 180 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. మా భూములు మాకు ఇస్తారా, 600 గజాల హెచ్ఎండి లేఔట్ చేసి ఇస్తారా అని రైతులు ప్రశ్నించారు.ఎమ్మార్వో, ఎమ్మెల్యే ,ఆర్డీవో, హెచ్ఎండిఏ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్ కు తెలపడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఫలితం శూన్యమైందని వారి ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్, శ్రీకాంత్, రమేష్, శ్రీనివాస్, విట్టల్, పోచయ్య, రమేష్ ,బిక్షపతి, మేదరి విట్ఠల్,నీలం వెంకటేష్,మేదరి రమేష్,కొరబోయిన పోచయ్య,బాల్ రాజ్,యాదయ్య,కంది నర్సింగ్ రావు,శ్రీకాంత్,మల్లేష్,సమయ్య, మేదరికృష్ణ,నర్సింహ, నరేష్,శ్రీను,సాయులు తదితరులు పాల్గొన్నారు. భారీ ఎత్తున బాధిత రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గంలో రూ. 22 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 18 : ( సమయం న్యూస్ ) :** ఇల్లందు నియోజకవర్గంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ 22 కోట్ల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. టేకులపల్లి మండల పరిధిలో పంచాయతీరాజ్ శాఖ చేపడుతున్న కోక్యా తండా నుండి పాత తడికలపూడి వరకు 1.25 కోట్ల రూపాయలతో బీటీ రహదారి, ధవుర్యా తండా నుండి కోక్యా తండా వరకు 1.45 కోట్ల రూపాయలతో బీటీ రహదారి, ధవుర్యా తండా నుండి పాత తడికలపూడి వరకు లక్ష్మీపురం వద్ద రూ. 83 లక్షల వ్యయంతో స్లాబ్ కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతతండా నుండి రాంపురం వరకు2.5 కోట్ల రూపాయలతో హై లెవల్ వంతెన నిర్మాణానికి పేట్రంచేలక వద్ద రెండు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి, కిష్టారం గ్రామంలో పీఆర్ రోడ్ నుండి స్మశానవాటిక వరకు హై లెవల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఇల్లందు మండల పరిధిలో మొండికుంట నుండి రామచంద్రాపురం రహదారిపై వాగు వద్ద ఆరు కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవల్ వంతెన , ఇల్లందు పట్టణంలోని జె.కె. కాలనీలో 1.56 కోట్లతో మినీ స్టేడియం అభివృద్ధి పనులు మరియు సౌకర్యాల కల్పనకు పనులకు, శంకుస్థాపన చేశారు. రహదారులు , భవనాలు శాఖ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని లలితాపురం గ్రామంలో ఖమ్మం-యెల్లందు రహదారి విస్తరణ, డివైడర్లు మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు రూ. 3.5 కోట్ల వ్యయంతో పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ప్రజలకు శాశ్వత సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి శాఖ ఈ ఈ వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికా రులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటిలో చిక్కుకు పోయిన నలుగురు మనుషులను గొర్రెలను కాపాడిన జిల్లా యంత్రాంగం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ఆగస్టు18( సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం చెట్లూరు గ్రామంలో భారీ వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు మనుషులు మరియు 656 గొర్రెలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో రక్షించిన అధికార యంత్రాంగం.కౌలాస్ నాలా ప్రాజెక్ట్ గేట్లు తెరవడంతో మంజీరానది వాగులో అకస్మాత్తుగా నీరు పెరగడంతో, జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలం చెట్లూరు గ్రామానికి చెందిన ఒక రైతు, గుండెకల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు గొర్రెల కాపర్లు మరియు జుక్కల్ మండలం బస్వాపూర్ కు చెందిన ఒక గొర్రెల కాపరి మొత్తం 4 గురు మనుషులు మరియు 656 కి పైగా గొర్రెలు వాగులోని చిన్నదీవిలో చిక్కుకుపోయారని సమాచారం అందడంతో జిల్లా కలెక్టర్ కామారెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత శాఖలకు అత్యవసరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మొదటగా మద్నూర్ ఫైర్‌స్టేషన్ 7మంది సిబ్బంది ఘటనాస్థలికి చేరుకోగా, వెంటనే రెండు పడవలతో 14మంది సభ్యుల SDRF బృందం, అలాగే కె. వినోద్‌కుమార్ RSI నేతృత్వంలోని 24మంది సభ్యుల 7వ బెటాలియన్ SDRF బృందం, మరియు కామారెడ్డి నుండి 4మంది ఫైర్‌స్టేషన్ బృందం రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. అదనంగా డీఎస్పీ బాన్సువాడ, సీఐ బిచ్కుంద, ఎస్ఐ బిచ్కుంద నాయకత్వంలోని 20మంది పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పూర్తి సహకారం అందించారు.




బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు బిచ్కుంద రెవెన్యూ బృందం (18మంది) పర్యవేక్షణలో ఈ రక్షణ చర్య విజయవంతంగా అమలుచేయబడింది. ఈ ఆపరేషన్‌ను కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్. సందన్న, నిజామాబాద్ జిల్లా అజ్ఞాపక అధికారి టి. పరమేశ్వర్ సంయుక్తంగా నడిపించారు. ్నమొదటగా ముగ్గురు గొర్రెల కాపరులను రక్షించి మానవ ప్రాణాలను కాపాడి వాగులోని మరో చిన్న దీవిలో చిక్కుకుపోయిన రైతును కూడా విజయవంతంగా రక్షించారు.ఎనిమిది గంటలకు పైగా కొనసాగిన ఈ భారీ రిస్క్యూ చర్యలో మొత్తం 4 మంది వ్యక్తులు మరియు 656 గొర్రెలు సురక్షితంగా రక్షించబడ్డారు.ఫైర్ డిపార్ట్మెంట్, SDRF బృందాలు, పోలీస్, రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్తుల సమన్వయ కృషి ఫలితంగా ఇది SDRF యొక్క అతిపెద్ద రక్షణ చర్యలలో ఒకటిగా నిలిచింది.

ఈ మనుషులను మరియు గొర్రెలను రక్షించిన ఈ రెస్క్యూ ఆపరేషన్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొని ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ భారీ రక్షణ చర్య, మానవ ప్రాణాలు మరియు పశువుల రక్షణలో జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు అన్ని శాఖలు వేగవంతమైన స్పందన, సమన్వయం, కట్టుబాటుకు నిదర్శనంగా నిలిచిందని ఈ రిస్క్యూలో పాల్గొన్న అందరినీ అభినందిస్తూ వర్షాలు మరియు వరదలు తగ్గుముఖం పట్టే వరకు జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లరాదని, ప్రమాదకరంగా నీరు ప్రవహించే లోతట్టు బ్రిడ్జిలు కాజ్వేల పైనుండి ప్రయాణాలు చేయరాదని, పశువులు, గొర్రెలను తీసుకొని లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరమైన వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పిల్లలు ఈత కొరకు నీటి వనరుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చిన అధికారులను మరియు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069 ను సంప్రదించాలని సూచించారు.

# భారీ వర్షాల నష్టంపై నివేదికలు సిద్ధం చేయాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ఆగస్టు18( సమయం న్యూస్). :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై విభాగాలవారీగా పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన నేపథ్యంలో భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, పంటలు, నివాస గృహాలు దెబ్బతిన్న ప్రాంతాలను తక్షణం సర్వే చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రహదారులు, వంతెనలు, దెబ్బతిన్న చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. వైద్య శాఖ అధికారులు ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజక వర్గాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు పంటల నష్టంపై సమగ్ర వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఆమె ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగించాలని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జెడ్పీ సీఈఓ గోవింద్, సిపిఓ జీవరత్నం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. రాజేందర్, ఇంజనీరింగ్, మున్సిపల్, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం మంజూరు.

మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు18( సమయం న్యూస్). :** జర్నలిస్టుల రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి 25 మంది వర్కింగ్ జర్నలిస్టులకు సోమవారంనాడు ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారంనాడు జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 3వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 18 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీరకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఏడుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ కమిటీ సమావేశంలో ఎంపికైన 18 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ఆగస్టు, 2025 మాసం నుండి ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదం, రైలు ప్రమాదం కారణంగా శాశ్వతంగా అంగవైకల్యం పాలైనవారు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నవారు, బ్రెయిన్ హేమరేజ్, బ్రైన్ ట్యూమర్ వ్యాధి గ్రస్తులు పని చేయలేని స్థితిలో ఉన్న ఆరుగురు జర్నలిస్టులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయము, మరొకరికి 50 వేల రూపాయల చొప్పున జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. (ఇందువెంట లబ్దిదారుల జాబితా జతపర్చనైనది).ఈ కమిటీ సమావేశంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, ఫైనాన్స్ డిప్యూటీ సెక్రటరీ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం కమ్యూనికేషన్ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డా.బిఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్టుమెంట్ ఇంచార్జి హెడ్ డా. యాదగిరి కంబంపాటి, దూరదర్శన్ ప్రోగ్రాం ఇంచార్జి సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో అసిస్టెంట్ డైరెక్టర్ (%ూ%), హెడ్ ఆఫ్ ప్రోగ్రాంస్ సుంకశారి రమేష్, మీడియా అకాడమి అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# తలనొప్పిగా మారిన భారత జట్టు ఎంపిక

## ఒక్కో ప్లేస్‌కు నలుగురు ఆటగాళ్లు పోటీ







ఆసియా కప్ 2025 నేపథ్యంలో భారత జట్టు ఎంపిక పెద్ద తలనొప్పిగా మారింది. సీనియర్ ఆటగాళ్లు, ఐపీఎల్ స్టార్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎవర్ని ఎంపిక చేయాలి? మరెవర్ని పక్కనపెట్టాలనే విషయాన్ని అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ తేల్చుకోలేకపోతుంది. ఒక్కో ప్లేస్‌కు ముగ్గురు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు. ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా బ్యాటర్‌గా దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్.. గతేడాదిగా టీమిండియా టీ20 జట్టులో లేడు. ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు ఇంగ్లండ్ గడ్డపై మెరుగైన ప్రదర్శనతో శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అతన్ని తీసుకోవాలా? లేదా? అనే విషయంపై అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అతనితో పాటు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌ల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.మంగళవారం ముంబై వేదికగా ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంది. అయితే తాజా సమాచారం ప్రకారం 15వ ఆటగాడి ప్లేస్ కోసం శ్రేయస్ అయ్యర్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్ మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా బ్యాటర్‌గా సత్తా చాటి 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. దాంతో అయ్యర్‌ను తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అంతేకాకుండా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఒత్తిడిని తట్టుకోవాలంటే అనుభవం కలిగిన ఆటగాళ్లు జట్టులో ఉండాలనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు రింకూ సింగ్ ఫినిషర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు. చివర్లో తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేయడం అతని స్పెషాలిటీ. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌తో పాటు అతను ఆడిన చివరి అంతర్జాతీయ టీ20ల్లో తీవ్రంగా నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా జట్టుకు అడ్వాంటేజ్‌గా మారనున్నాడు. ఇప్పటికే భారత్ తరఫున అతను సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో అతను అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. మరీ సెలెక్టర్లు ఎవర్ని ఎంపిక చేస్తారో చూడాలి.

# టీంకు కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడు

### ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ వెల్లడి




గత సంవత్సరం జులైలో టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సెలక్ట్ అయ్యాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో భారత్ పెద్దగా విజయాలు సాధించలేదు. టీమ్ సెలక్షన్, స్ట్రాటజీల విషయంలో గంభీర్ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. నాలుగు టెస్ట్ సిరీస్‌లలో ఒకే ఒక్క గెలుపు దక్కింది. స్పెషలిస్ట్ ప్లేయర్స్ కంటే ఆల్ రౌండర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం, కీలక బౌలర్లపైనే అతిగా ఆధారపడటం వంటి నిర్ణయాలతో విమర్శలు ఎదుర్కొన్నాడు.

ఈ ఛాలెంజెస్ ఉన్నప్పటికీ గంభీర్ మ్యాన్ మేనేజ్‌మెంట్‌లో మాత్రం హైలెట్ అయ్యాడు. యంగ్ ప్లేయర్లను ఇన్‌స్పైర్ చెయ్యడంలో, వారిలోని బెస్ట్‌ని బయటకు తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడు. టాప్, సీనియర్ ప్లేయర్లు రోహిత్, కోహ్లీ రిటైర్ అయ్యాక యంగ్ టీమ్ ఇండియాకి కోచ్ మంచి గైడెన్స్ ఇచ్చాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌లేటెస్ట్ ఇంటర్వ్యూలో చెప్పాడు.ప్రస్తుతం ఇండియా టీమ్ ట్రాన్సిషన్ ఫేజ్‌లో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్లు రిటైర్మెంట్ ఇచ్చేశారు. మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి కీలక బౌలర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం లేదు. ఇప్పుడున్న టీమ్‌కి మరీ ఎక్కువ ఎక్స్‌పీరియన్స్ లేదు. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ మాత్రమే ఎక్స్‌పీరియన్స్‌డ్ బ్యాట్స్‌మెన్‌గా ఉన్నారు. బుమ్రా, సిరాజ్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌ను లీడ్ చేస్తున్నారు. చాలామంది ప్లేయర్లు అరంగేట్రం లేదా లాంగ్ గ్యాప్ తర్వాత తిరిగి వచ్చినవారే. టీమ్ టఫ్ స్పాట్‌లో ఉంది. ఇలాంటి టైమ్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడని ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ 'రెవ్‌స్పోర్ట్జ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గంభీర్ స్ట్రెంత్ ప్లేయర్స్‌ని మోటివేట్ చేయడంలో ఉందని, అతడు టీమ్ ఇండియాకి ప్రాతినిధ్యం వహించడం గౌరవమని శార్దూల్ చెప్పాడు. యంగ్‌స్టర్స్ టాలెంట్‌పై నమ్మకం ఉంచాడని, టీమ్ మీటింగ్స్‌లో గంభీర్ చెప్పిన మాటలను శార్దూల్ గుర్తుచేసుకున్నాడు. 'దేశానికి ఆడటం మీ అదృష్టం. మీకు నమ్మకం ఉంటే, మీరు ఓడించలేని ప్రత్యర్థి లేదు. ఇది మీ రోజు అయితే, మీరు ఎంతగా కోరుకుంటే, అంతగా విజయం సాధిస్తారు.' అని గంభీర్ చెప్పాడని వివరించాడు.హెడ్ కోచ్ మోటివేషన్‌తో, ఈ మైండ్‌సెట్ ప్లేయర్స్‌లో కనిపించింది. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి యంగ్ ప్లేయర్స్ గంభీర్ గైడెన్స్‌లో డెవలప్ అయ్యారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇబ్బంది పడిన శార్దూల్ కూడా గంభీర్ తన కాన్ఫిడెన్స్‌ని బూస్ట్ చేశాడని చెప్పాడు. యంగ్ ప్లేయర్స్‌లోని ఎనర్జీని యూజ్ చేసుకోవడం గంభీర్ విధానం. మోడర్న్ క్రికెట్‌లో, కోచ్ పాత్ర టెక్నికల్ ఛేంజెస్ కంటే, నమ్మకాన్ని పెంపొందించడంలోనే ఎక్కువగా ఉంటుందని గంభీర్ అర్థం చేసుకున్నాడు. తమను తాము నిరూపించుకోవడానికి ఆసక్తిగా ఉన్న యంగ్ ప్లేయర్స్‌కి గైడెన్స్ ఇచ్చాడు. 'యంగ్ ప్లేయర్స్ జట్టులో ఉన్నప్పుడు, వారు ప్రపంచం ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఏదైనా చేస్తారు. అదే టీమ్ ధైర్యాన్ని పెంచింది. మా జట్టును ముందుకు నడిపించింది' అని శార్దూల్ వివరించాడు.

# మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం

### శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు



అన్ని ఫార్మాట్లకూ సరిపోయే ఆటతీరుతో, సవాళ్లను దాటే ధైర్యంతో, అలరించే షాట్లతో 'విరాట్ తర్వాత ఎవరు?' అనే ప్రశ్నకు తానే సమాధానం చెబుతున్నాడు ఈ పంజాబీ యువ సంచలనం శుభ్?మన్ గిల్. తాజాగా ఇంగ్లాండ్‌పై జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా కూడా అదరగొట్టాడు. తన ప్రయాణం, తన కలల గురించి చెప్పుకున్న ముచ్చట్లు ఇవే.'మా నాన్నకి క్రికెట్ అంటే అపారమైన ఇష్టం. నిజానికి ఆయనకే క్రికెటర్ కావాలనేది కల. కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా సాధ్యం కాలేదు. ఆ కలను నా ద్వారా నెరవేర్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఒకసారి మ్యాచ్ చూసేందుకు నేను నాన్నతో కలిసి మొహాలీ వెళ్లాను. అక్కడి స్టేడియం వాతావరణం చూసిన తర్వాత, 'నా బిడ్డ ఇక్కడే క్రికెట్ నేర్చుకోవాలి' అని అనుకున్నారు నాన్న. ఆ తర్వాత మేమంతా మొహాలీకి మారిపోయాం 'చదువుకుంటూనే మొహాలీ క్రికెట్ అసోసియేషన్ అకాడమీలో చేరాను. ప్రతి రోజు ఉదయం నాలుగు గంటలకు లేచి అకాడమీకి వెళ్లేవాడిని. రెండు గంటల ప్రాక్టీస్ చేసి స్కూల్‌కి వెళ్ళేవాడిని. స్కూల్ నుంచి వచ్చాక మధ్యాహ్నం నాన్న పర్యవేక్షణలో ఒక గంట సాయంత్రం మళ్లీ మూడు గంటలు అకాడమీలో కఠినమైన ప్రాక్టీస్ చేసేవాడిని. అదే నా ఆటతీరుకు పునాది"నా ఆట ఎప్పుడూ నాకంటే పెద్దవాళ్లతోనే ప్రారంభమైంది. పదకొండేళ్లకే అండర్-16 జట్టులోకి పదహారేళ్లకే అండర్-19 జట్టులోకి ఎంపికయ్యా. ఈ ప్రయాణం నాకు కొత్త సవాళ్లు విసిరింది అదే నన్ను మెంటల్‌గా, టెక్నికల్‌గా తీర్చిదిద్దింది"2018లో జరిగిన అండర్%-%19 ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాను. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. అప్పుడే ఐపీఎల్ వేలం జరగ్గా కోల్‌కతా జట్టు నన్ను రూ.1.8 కోట్లకు కొనుగోలు చేసింది' 'ఆ తర్వాత 2019లో భారత్ వన్డే జట్టులోకి ఎంపికయ్యా. 2020 చివర్లో టెస్టుల్లో కూడా నా డెబ్యూ జరిగింది. అలా ఒక్కో మెట్టుగా నా క్రికెట్ ప్రయాణం ముందుకు సాగింది' 'గెలుపులో మాకంటే ఎక్కువ సంతోషపడేది. ఓటమిలో మాకంటే ఎక్కువ బాధపడేది మా అమ్మే. ఆమె రియాక్షన్ చూసి నాకు ఆటలో మోటివేషన్ రెట్టింపవుతుంది. ఇక మా అక్క సంగతి వేరే. ఆమె నా బెస్ట్ ఫ్రెండ్. నా సీక్రెట్స్ అన్నీ ఆమెకే తెలుసు. 'సాధారణంగా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ జెర్సీ నంబర్స్ కోరుకుంటారు. కానీ నాకు మాత్రం డబుల్ డిజిట్ 77 వచ్చింది. అండర్%-%19 వరల్డ్‌కప్‌లో నేను నంబర్ 7 జెర్సీ కావాలని అడిగాను. అప్పటికే ఆ నంబర్ వేరొకరికి ఇచ్చేశారు. అప్పుడు నేను 77 ఎంచుకున్నాను. రెండు సెవెన్స్ (77) అది కూడా నా లక్కీ నెంబర్ అయిపోయింది' 'ఇంట్లో వాళ్లు నన్ను 'కాకా' అని పిలుస్తారు. (పంజాబీలో దానికి 'బేబీ' అని అర్థం. మన తెలుగులో బుజ్జీ, చిన్నీ అన్నట్టే). అభిమానులకైతే నేను 'ప్రిన్స్'. 'నా బెస్ట్ ఫ్రెండ్ ఇషాన్ కిషన్. ఫుడ్‌లో నాకు సుషీ, ఆలూ పరాఠా చాలా ఇష్టం"చిన్నప్పుడు నాకు బ్యాట్, బాల్ తప్ప వేరే బొమ్మలు కావలసిన అవసరమే ఉండేది కాదు. అవే నా తోడు. నిద్రపోయేటప్పుడుకూడా వాటిని నా పక్కన పెట్టుకునేవాడిని. నా ఆ క్రేజ్ చూసిన నాన్న మా పొలంలోనే ఒక చిన్న గ్రౌండ్ సిద్ధం చేశారు. ఊరిలోని పిల్లల్ని పిలిచి, నన్ను ఔట్ చేస్తే రూ.100 ఇస్తానని చెప్పేవారు. అప్పట్లో డబ్బులు పోకూడదనే ఉత్సాహంతో వికెట్ కాపాడుకునే నైపుణ్యం నేర్చుకున్నాను. అదే నన్ను ఇక్కడిదాకా తీసుకొచ్చింది. అందుకే నాన్నే నా తొలి గురువు అని ఎప్పుడూ చెప్పుకుంటుంటా. ఇప్పటికీ మ్యాచ్ అయిపోయాక ముందుగా ఫోన్ చేసే వ్యక్తి మా నాన్నే'నాకు మొదటి నుంచీ అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉంది. అదే నాకు టీమ్‌లో ఒక బలం. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు రెండు సీజన్ల పాటు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఇప్పుడు నాకు చాలా ఉపయోగపడుతోంది. కానీ, బీసీసీఐ నా పేరును టెస్టు కెప్టెన్‌గా ప్రకటించగానే 'విదేశాల్లో ఏ రికార్డు లేకుండా ఎలా ఎంపిక చేశారు?' అంటూ చాలా విమర్శలు వచ్చాయి. అయితే సారథిగా నా తొలి టెస్టులోనే మెరుగైన ప్రదర్శన ఇవ్వగానే అందరికీ నా సామర్థ్యంపై నమ్మకం పెరిగింది. ఇక దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %-% వాళ్లిద్దరి నైపుణ్యాలు నాలో ఉన్నాయని చెబుతుండటం నాకు మరింత బలాన్నిచ్చింది. అది నాకు మోటివేషన్ కూడా అయిందని అన్నారు.

# ఆసియా కప్‌లో భారత్‌ను ఓడిస్తాం

### పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్




పాకిస్తాన్ క్రికెట్ బోర్డు 2025 ఆసియా కప్ కోసం 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ సందర్భంగా కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. జట్టు ఎంపికలో ఆశ్చర్యకరంగా బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి ప్రముఖ ఆటగాళ్లను సెలెక్టర్లు పక్కన పెట్టారు. పీసీబీ చీఫ్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ఈ జట్టు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టును ఓడించే సామర్థ్యం కలిగి ఉందని ధీమాగా ఉన్నారు. ఇటీవలి పేలవమైన ప్రదర్శనలు ఉన్నప్పటికీ, ఈ జట్టు ఆసియా కప్‌లో భారత్‌ను ఓడించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్కంఠభరితంగా ఉంటాయి. ఈ 17 మంది సభ్యుల జట్టు ఏ జట్టునైనా ఓడించే సత్తా కలిగి ఉంది. మనం వారిపై ఒత్తిడి చేయకూడదు, కానీ నాకు ఈ జట్టు మీద పూర్తి నమ్మకం ఉంది," అని జావేద్ అన్నారు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి, బాబర్ ఆజం వంటి సీనియర్ ఆటగాళ్లను తప్పించింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆటగాళ్ల ఎంపికలో కీలక పాత్ర పోషించిందని జావేద్ తెలిపారు. "మేము సీనియర్ ఆటగాళ్లను పూర్తిగా విస్మరించడం లేదు. ప్రస్తుత ఎంపిక ఆటగాళ్ల అభివృద్ధిని బట్టి జరిగింది. సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, మరియు ఫఖర్ జమాన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చు. సాహిబ్‌జాదా తిరిగి రాగలిగాడు, సైమ్ కూడా ప్రారంభంలో ఇబ్బంది పడినా తర్వాత రాణించాడు," అని జావేద్ వివరించారు. ఆయన మరింత మాట్లాడుతూ, "ఆటగాడి కెరీర్‌ను ఒక్కసారిగా ముగించలేం. అవకాశాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ప్రస్తుతం కొందరు ఆటగాళ్లు , బిగ్ బాష్ లీగ్ వంటి టోర్నమెంట్లలో అనుభవం సంపాదిస్తున్నారు. ఎవరు మెరుగైన ప్రదర్శన చేస్తారో, వారే జట్టులో చోటు దక్కించుకుంటారు," అని జావేద్ స్పష్టం చేశారు. బాబర్ ఆజం జట్టులో చేరని విషయంపై మాట్లాడుతూ, జావేద్ ఇలా అన్నారు: "బాబర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో మరియు స్ట్రైక్ రేట్‌లో కొన్ని అంశాల్లో మెరుగుపడాలని మేము సూచించాము. అతను దానిపై కఠినంగా పని చేస్తున్నాడు. బాబర్ వంటి ఆటగాడు బిగ్ బాష్ లీగ్‌లో ఆడి, టీ20 ఫార్మాట్‌లో మెరుగైన ప్రదర్శన చేయగలడని నమ్ముతున్నాము. అతను అద్భుతమైన ఆటగాడు, అతన్ని విస్మరించడం అసాధ్యం." అని జావేద్ పేర్కొన్నాడు.


**పాకిస్తాన్ క్రికెట్ జట్టు :** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్ , ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మొకిమ్




# రావు బహద్దూర్ టీజర్

టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. 'రావు బహదూర్' అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.'అనుమానం పెనుభూతం' అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



**బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈ సినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. ఇంగ్లీష్, కన్నడ భాషల్లో సమాంతరంగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా వచ్చే ఏడాది మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.**

# దివంగత కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం...

### ఆయన సతీమణి రుక్మిణి తుది శ్వాస విడిచారు...



దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇంట విషాదం నెలకొంది. ఆయన భార్య రుక్మిణి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సోమవారం ఆగస్టు 18న తుదిశ్వాస విడిచారు. కాగా కోట శ్రీనివాసరావు నెల రోజుల క్రితమే పరమపదించారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో జూలై 13న కన్నుమూశారు. ఆయన మరణించిన నెల రోజులకే భార్య మరణించడం విషాదకరం! కోట రుక్మిణి మృతిపై పలువురు సెలబ్రిటీలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. విలక్షణ నటుడు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా కోట శ్రీనివాసరావు తనదైన ముద్ర వేశారు. విలన్‌గా, తండ్రిగా, కామెడీ విలన్‌గా, రాజకీయ నాయకుడిగా విభిన్న పాత్రలో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో రంగప్రవేశం చేసిన కోట.. అన్నిరకాల పాత్రలు పోషించి తెలుగు తెరపై ఆల్‌రౌండర్‌గా నిలిచారు.

# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి




టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి

విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

# ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్

### ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు- నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది.ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీక్రి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెడవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు- నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.

# కొదమసింహాలో ఆ ఏమోషన్ లేదు

### ఆనాటి చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం

ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవు తుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# భారీ వర్షాల నేపథ్యంలో పలు చెరువుల సందర్శన

### - గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 18(సమయం న్యూస్) :** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని పలు చెరువులను సోమవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సందర్శించారు. గడ్డపోతారంలోని అయ్యమ్మ చెరువు అలుగు తూములను పరిశీలించి పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని జెసిపి సహాయంతో తొలగించామని తెలిపారు. వావిలాల గ్రామంలో గల బాపనుకుంటా అలుగు పారుతున్నందున రాకపోకలు జరగకుండా భారీ కేట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదారం బ్రాహ్మణ చెరువును గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించి వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వావిలాల పర్ష చెరువును జిన్నారం మండల తాసిల్దార్ దేవదాసు,ఇరిగేషన్ ఇంజనీర్ ప్రసాద్, జిన్నారం మండల మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, జిన్నారం ఎస్సై హనుమంత్ తో కలిసి సందర్శించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది శేఖర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ఆటో ప్రయాణ సౌకర్యం

### - సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 18,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నుండి పై చదువుల నిమిత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు విద్యార్థులకు ఆటోలు ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కల్పించారు. సోమవారం సిజిఆర్ ట్రస్ట్ ద్వారా ఆటోల వారికి ఈనెల 15వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఆటో చార్జీలను ముందుగానే చెల్లించడం జరుగుతుందని సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. మంబాపూర్ గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు ఆటోలోనే వెళ్లాలని వారు తెలియజేశారు.దీనికి పిల్లలు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి తన వంతు సాయం చేసిన బిజెపి యువ నాయకుడు



**వెల్దుర్తి ఆగస్టు 18,( సమయం న్యూస్ ):** వెల్దుర్తి గ్రామంలోని బోయిలగూడెంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పానుగంటి మహేష్ ఇల్లు వర్షాల కారణంగా మొత్తం కూలిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి గ్రామ మాజీ వార్డు సభ్యులు హనుమాద్రి శ్రీధర్ గౌడ్ తక్షణమే స్పందించి ఇంటి మరమ్మత్తులు కోసం టాపర్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబం ఇట్లాంటి సమస్యలు ఉంటే నాకు తెలియజేస్తే కచ్చితంగా నా వంతు సహాయం అందిస్తానని మాజీ వార్డు సభ్యులు హనుమాద్రి శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్ పటేల్, యువకులు పాల్గొన్నారు.శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామంలో ఇలాగే చాలా ఇండ్లు ఉండడం మరమ్మత్తులు చేయించలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికారులు తనిఖీ చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

# నిజామాబాద్ టాస్క్ ఫోర్స్‌లో భారీ మార్పులు




**కామారెడ్డి 18(సమయం న్యూస్) :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కీలక నిర్ణయం తీసుకున్నారు. కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ విభాగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, ఒకేరోజులో 14మందిని బదిలీ చేశారు. వీరిలో ఒకరైన సీఐ, ఇద్దరు ఎస్సైలు, మిగతావారు సిబ్బంది ఉన్నారు. ఈ అకస్మాత్తు మార్పులు కమిషనరేట్ పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

అవినీతి ఆరోపణల నేపథ్యం... టాస్క్ ఫోర్స్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిపై గత కొ

ంత కాలంగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు ఈ విభాగానికి చెందిన ఏసీపీ విష్ణుమూర్తి కూడా తీవ్రమైన అవినీతి ఆరోపణల కారణంగా సస్పెన్షన్‌కు గురయ్యారు. ఉన్నతాధికారులు అనేక చర్యలు చేపట్టినప్పటికీ కొందరి తీరు మాత్రం మారలేదు. ఇటీవల ఏఆర్ నుంచి టాస్క్ ఫోర్స్‌కు అటాచ్ చేసిన సిబ్బందిపైనా విమర్శలు వెల్లువెత్తాయి.

బదిలీల జాబితా...ప్రస్తుతం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్యను సీసీఆర్బీకి బదిలీ చేశారు. ఎస్సై గోవింద్‌ను ఆర్మూరుకు, మరో ఎస్సై శివరాంను సీసీఆర్బీకి పంపారు. సిబ్బంది యాకుబ్ రెడ్డిని సీసీఆర్బీకి, లస్మన్నను భీమ్గల్ పోలీస్ స్టేషన్‌కు, సుధీర్‌ను రెంజల్ పోలీస్ స్టేషన్‌కు, అనిల్ కుమార్‌ను సీసీఎస్‌కి, రాజును బోధన్ టౌన్‌కు బదిలీ చేశారు. సచిన్‌ను భీమ్గల్‌కు, అన్వర్‌ను బోధన్ టౌన్‌కు పంపించారు. అలాగే అనిల్, శ్రీనివాస్, ఎన్.సచిన్, సాయినాథ్‌లను ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. తక్షణమే ప్రస్తుత స్థానాల నుంచి రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కొత్తవారికి అవకాశం...అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా వంటి నేరాల నియంత్రణలో టాస్క్ ఫోర్స్ పాత్ర ఎంతో ముఖ్యమైనది. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి దాడులు జరిపితేనే అక్రమాలపై నియంత్రణ సాధ్యమవుతుంది. అయితే కొందరు అక్రమార్కుల వద్ద నుంచి మామూలు తీసుకోవడం పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తోంది. అందుకే సీపీ సాయి చైతన్య త్వరలో ఎలాంటి మచ్చలేని సిబ్బందిని కొత్తగా నియమించనున్నట్లు సమాచారం.

## లింగాకర్షక బుట్టలు సద్వినియోగం చేసుకోవాలి.


### భారత నవ నిర్మాణ సంస్థ, ఎల్ డి సి సంస్థల ఆధ్వర్యంలో లింగాకర్షణ బుట్టల పంపిణీ.



**రాయపోల్,ఆగస్టు18:** రైతులు లింగాకర్షక బుట్టలు సద్వినియోగ చేసుకోవాలని గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్, ఎల్డిసి ప్రతినిధి అఖిలేష్ లు అన్నారు.రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో రైతు వేదిక లో 150 మంది రైతులతో సోమవారం సమావేశం యేర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగు,నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి,అరికట్టడానికి రసాయనాలు లేకుండా ఒక ఎకరానికి 8 నుండి 10 లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలన్నారు. లింగాకర్షణ బుట్టల యొక్క ప్రాముఖ్యతను,వాటి ఉపయోగాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయంలో పత్తి పంట ప్రధాన సమస్య అయిన గులాబి రంగు పురుగు నివారణకు,సమగ్ర పంట సస్యరక్షణ విధానాలను తెలియజేస్తూ పత్తి పంటలో అధిక దిగుబడి సాధించుటకు రసాయనాలు లేని వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ లింగాకర్షక బుట్టలు అందరూ పెట్టుకోవాలన్నారు. ఎల్ డి సి సంస్థ,బీసీఐ రైతులకు ఉచితంగా లింగాకర్షణ బుట్టలు పంపిణి చేసారు.రైతులు తప్పని సరిగా వాటిని పత్తి పంటలో ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మారి ప్రతినిధి రాజు పీ యు మేనేజర్ కల్పన, అగ్రికల్చర్ ఆఫీసర్ నరేష్ , అగ్రికల్చర్ ఎక్స్టెన్సీ ఆఫీసర్ ప్రవీణ్, పియు కో ఆర్డినేటర్ భాస్కర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### - పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 18 (సమయం న్యూస్) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ప్రమోద్ రెడ్డి, గోపాల్, రుశ్వంత్ రెడ్డి, తలారి రాములు, దాసు, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న చెరువులు కుంటలు



**పటాన్ చెరు, ఆగస్టు 18,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని పలు గ్రామాల చెరువులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్నాయి. నియోజకవర్గంలోని జిన్నారం, గుమ్మడిదల మండల పరిధిలోని చాలా చెరువులు నిండి సోమవారం అలుగులు పారాయి. భారీ వర్షాలకు చెరువులు నిండడంతో రైతులు, మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు. చెరువుల వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చెరువులు, వాగులు పొంగి ప్రవహించడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తమై ముంపు ప్రాంతాలు సందర్శించారు. రోడ్డుపై నుండి వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలలో నిషేధాజ్ఞలు విధించారు. వరద ప్రవాహం ఉన్న రోడ్లను మూసివేసి వాహనదారులను దారి మళ్ళించడం జరిగింది. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ప్రజలను కోరింది. రాబోయే మూడు రోజులు వర్షాలు అధికంగా ఉండడంతో ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు.

## మంచినీటి కుళాయిలో మురుగు నీరు సరఫరా



**పటాన్ చెరు, జిన్నారం, ఆగస్టు 18,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో సోమవారం మంచినీటి కుళాయిలు మురుగునీరు వచ్చిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళాయిలో మురుగు నీరు రావడంతో వాటిని వాడుకునే పరిస్థితులు లేక వృధాగా వదిలేసారని గ్రామస్తులు అన్నారు. వర్షాకాలంలో ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సిబ్బంది స్పందించి మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకున్నారు.

## పటాన్చెరు భారతి నగర్ డివిజన్‌లో 32 లక్షలతో చైన్ లింక్ మెష్ శంకుస్థాపన



**పటాన్ చెరు, ఆగస్టు 18,(సమయం న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏం.ఏం.టి.ఎస్ రోడ్ లో సుమారు 32 లక్షల వ్యయంతో చైన్ లింక్ మెష్ శంకుస్థాపన కార్యక్రమాన్ని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ఈ ప్రాంతం చెత్తతో నిండిపోవడంతో అనేకసార్లు శుభ్రపరిచినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని, అందువల్ల గ్రీనర్‌తో పాటు చైన్ లింక్ మెష్ ఏర్పాటు చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని తెలిపారు. డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రణాళికబద్ధంగా, దశలవారీగా చేపడుతున్నామని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ ఏ.ఈ ఫైజెన్,ఎల్.ఐ.జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి,మ్యాక్ సొసైటీ సలీం, సెక్రెటరీ నందగోపాల్,డైరెక్టర్లు పాపయ్య,రామరావు,సర్కిల్ బి.ఆర్.ఎస్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ,మైనార్టీ సెక్రెటరీ గౌస్,మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్,జాకీర్,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి,వెంకట్ రెడ్డి,నరేష్,విజయ్,రాజు,కొండల్ తదితరులు పాల్గొన్నారు.